
రండి!
దర్శించండి!!
తరించండి!!!
శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానము
శింగరకొండ, అద్దంకి (మం), బాపట్ల జిల్లా
70వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవములు
శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారు
తేది : 12-03-2025 బుధవారం నుండి తేది : 14-03-2025 శుక్రవారం వరకు
స్వామి వారి దర్శనం - తిరునాళ్ళ
తేది : 14-03-2025 శుక్రవారం ఉ.గం. 5.30 ని॥లకు
రథోత్సవము సా.గం. 6-00 లకు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు
ప్రారంభించబడును.
దేవస్థానములో జరుగు రాతిముఖ మండపం పునర్నిర్మాణమునకు మరియు వివిధ అభివృద్ధి
కార్యక్రమములకు భక్తులు సహకరించి విరివిగా విరాళములు ఇచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.
సదా స్వామి వారి సేవలో
మదమంచి తిమ్మానాయుడు, M.Sc., L.L.B.
సహాయ కమీషనర్ & కార్యనిర్వాహణాధికారి
రథోత్సవము ప్రారంభకులు :
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖా మాత్యులు


శ్రీ కంది రవిశంకర్ గారు
జనసేనపార్టీ నాయకులు
జనసేనపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం
శుభాకాంక్షలు
MAR
14
జనసేన
నేడు పిఠాపురంలో జరుగుతున్న జనసేనపార్టీ 12వ ఆవిర్భావ
దినోత్సవ సభకు జనసేన నేతలు, సైనికులు, వీర మహిళలు,
అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని
సభను విజయవంతం చేయవలిసినదిగా కోరుచున్నాము
జనసేన పార్టీ
ప్రకాశం జిల్లా
కళ్యాణ్ ముత్యాల
జనసేన జిల్లా కార్యదర్శి
అయినాబత్తిని రాహుల్
36వ డివిజన్ అధ్యక్షులు, ఒంగోలు

# శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్లు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్నంవారిపాలెం లో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి తిరునాళ్లు వేడుకలకు ఆహ్వానించారు మున్నంవారి పాలెం భక్త బృందం. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ క్రోధి నామ సంవత్సర పాల్గొన శుద్ధ పౌర్ణమి శుక్రవారం ది.14.03.2025 న ఉదయం 11.05 ని" లకు ఉత్తరా నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశము నందు కళ్యాణ మహోత్సవము. కొమ్మూరి విష్ణుమూర్తి జ్ఞాపకార్థం ధర్మపత్ని పార్వతి దేవి కుమారులు సుబ్రహ్మణ్యం, రమణ,అశోక్‌లచే మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. శనివారం 15.03.2025 ఉ.8 గం. పాల పొంగళ్ళు, సా.4 గం. మేళ తాళాలతో అమ్మ వారికి పసుపు కుంకుమలు. సా.7 గం. గొప్ప తిరునాళ్లు. పాట కచేరీలు, కోలాటాలు, విద్యుత్ ప్రభలు, హరిశ్చ ంద్ర నాటకం, డాన్స్ బేబీ డాన్స్, సాంస్కృతి కార్యక్ర మాలు జరుగునని తెలిపారు. కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అమ్మ వారి తీర్థం ప్రసాదములు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## లారీ ఢీకొని మహిళ మృతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బస్సు దిగి రోడ్డు దాటుతుండగా లారీ ఢీ కొని మహిళ మృతి చెందిన సంఘటన బాపట్ల పట్టణంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. బాపట్ల జిల్లా పర్చూరు మండలం చెరుకూరు గ్రామ వాసి నెల్లూరి శేషమ్మ(50) బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ లో నివాసముంటున్న కూతురు వద్దకి వస్తున్న క్రమంలో బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో బస్సు దిగి రోడ్డు దాటుతున్న క్రమంలో దాన్యం లోడ్ తో బాపట్ల నుండి పొన్నూరు కు వెళ్తున్న ఏపీ 07 టి ఎఫ 7939 నెంబర్ గల లారీ ఢీకొని మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకొని పట్టణ ఎస్సై చంద్రావతి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని పరిశీలించి లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శవ పరీక్షలు నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి అల్లుడు అంచే రాంబాబు కి సమాచారం అందించారు.

## 100% ఉత్తీర్ణత సాధించాలి: పులిపాక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్షల్లో ఏవివి పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు పాఠశాల కరస్పాండెంట్ పులిపాక రఘురామ్ శర్మ. బాపట్ల పట్టణం ఏవివి ఉన్నత పాఠశాలలో పదవ తర గతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు, స్కేలు అందించారు. పాఠశాల కరస్పాండెంట్ పులిపాక రఘురామ్ శర్మ. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలకు బాగా చదివి అందరూ మంచి మార్కులతో నూరుశాతం ఉత్తీర్ణ త సాధించాలని కోరారు. పదో తరగతి బోధన ఉపా ధ్యా యులు పరీక్ష సమయంలో విద్యార్థులు అనుసరిం చవ లసిన నియమాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యడ్ల సత్య వతి, ఉపా ధ్యా యులు పి నాగేశ్వరరావు, కళ్యాణి, నిర్మల, శ్రీని వాస రావు, దుర్గ, ఉమా మహేశ్వరరావు, కోటేశ్వరమ్మ, నాగ రాజా కుమారి, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సరళ రామాయణకర్త మొల్ల: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయణం రచించారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కవియిత్రి ఆతుకూరి మొల్లమాంభ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొల్లమాంభ కడప జిల్లా బద్వేలు గ్రామంలో జన్మించారని, మొల్ల అంటే జాస్మిన్ అని అర్థమని ఇది దేవునికి ఇష్టమైన పువ్వు అని, కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ఎంతో సరళంగా ఉంటుందని, మొల్ల రామాయణం లో చాలా సరళమైన తెలుగు పదాలను ఉపయోగించి సంస్కృత పదాలను తక్కువగా వినియోగించారన్నారు. మల్ల కవిత్వం నాలుకపై తేనెలా ఉంటుందని తేనె నాలుకకు తగిలిన వెంటనే అనుభూతి చెందినట్లుగానే ఉంటుందని, మొల్ల శ్రీనాథ, విజయనగర సామ్రాజ్యం లోని కవులకు సమకాలికురాలుగా నిలిచారన్నారు. స్వేచ్ఛ సమానత్వం లేని రోజుల్లో బాగా చదువుకొని మల్ల రామాయణాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్, జిల్లా వెనుకబడిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా పౌర సంబంధాల అధికారి మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత బాపట్లగా తీర్చిదిద్దుదాం: కమిషనర్ రఘునాథరెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం కార్యాలయం కౌన్సిల్ హాల్ లో గురువారం మెప్మా స్వయం సహాయక సంఘాల రిసోర్స్ పర్సన్స్ లు, సచివాలయ పర్యావరణ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వారితో చర్చించారు. ప్రతి ఇంటి యజమాని తడి చెత్త పొడి చెత్త, హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే ఇచ్చే పద్ధతిని అవలంబించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. 100% డోర్ టు డోర్ కలెక్షన్ చేసి చెత్త రహిత బాపట్ల గా తీర్చిదిద్దుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యా దులను ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించాలన్నారు. స్వయం సహాయక గ్రూపు సభ్యు లకు సమావేశాలు ఏర్పా టు చేసి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల కు అవగాహన కల్పించాలన్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమము పై మెప్మా రిసోర్స్ పర్సన్లు, సచివాలయ పర్యావరణ కార్యదర్శుల సమిష్టి సమన్వయంతో ప్రజలను చైతన్యవంతులను చేయాలని అన్నారు. మెప్మా సి.యం. యం. నర్రా సుబ్రహ్మ ణ్యం, శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# అత్యాచారానికి గురైన కుటుంబాన్ని ఆదుకోవాలి



నగరం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నగరం ఎస్టీ కాలనీలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ శ్రీనివాసరావు-రమణల 11 సంవత్సరాల కుమార్తెపై అత్యాచారానికి గురైన సంఘటనలో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలంటూ బహుజన ప్రజా సంఘాల నేతలు బాధిత కుటుంబ సభ్యులతో కలసి ర్యాలీగా వెళ్ళి మండల తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. బహుజన ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం 8 లక్షల రూపాయిలు ఆర్థికసహాయం, ఐదు సెంట్ల ఇంటి స్థలంతోపాటు ఇల్లు కట్టించాలని, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించి చదివించాలని డిమాండ్ చేశారు. బాలికలపైన మహిళలపైన హత్యలు, అత్యాచారాలు జరగకుండా, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. కార్యక్రమంలో బహుజన మహాసభ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జిఆర్ భగత్‌సింగ్, గిరిజన ఐక్య వేదిక కన్వీనర్ ఊసరపు వెంకటేశ్వర్లు, జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, ఎరుకల హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి నల్లమౌతం ధర్మేంద్ర, ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ శంకరు, ఆర్పీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య, ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇట్టా ధనకోటేశ్వరరావు, గిరిజన నాయకులు దేవరకొండ రాము, ఇతర ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధా ప్రాధాన్యత కలిగి ఉండాలి



నగరం, మేజర్ న్యూస్ : బయో మెడికల్ సెన్సార్ల, నానో నిర్మిత రసాయన పదార్థాల్లో కృత్రిమ మేధా ప్రాధాన్యతలను అమెరికాలోని లోవా యూనివర్శిటీ రీసెర్చి అసోసియేట్, విఐటి ఎపి యూనివర్శిటీ ప్రొఫెసర్ మొరు సత్యనారాయణ విద్యార్థులకు వివరించారు. గురువారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో భౌతిక, రసాయన శాస్త్ర శాఖల ఆధ్వర్యంలో "పారిశ్రామిక అనువర్తనాల్లో కృత్రిమ మేధో సాంకేతికతల ఉపయోగం" అనే అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. మరో వక్త విఐటి అమరావతి ప్రొఫెసర్ వింట సురేంద్రరెడ్డి మాట్లాడుతూ క్వాంటం భౌతిక శాస్త్రంలో కృత్రిమ మేధ తీసుకువస్తున్న విప్లవాత్మక మార్పులను వివరించారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ కృత్రిమ మేధ ఆధారిత కోర్సులను, సాంకేతికతలను ప్రవేశపెట్టి విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం కళాశాల సిబ్బంది ప్రొఫెసర్ మొరు సత్యనారాయణ, ప్రొఫెసర్ వింట సురేం ద్రరెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అకడ మిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ పి. వెంక టనారాయణ, భౌతిక శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ పంచుమర్తి శ్రీనివాసరావు, రసాయన శాస్త్ర శాఖాధిపతి రాచేటి ప్రసన్నబాబు, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, అధ్యాపక విద్యార్థులు పాల్గొన్నారు.

## 108 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు 108 అంబులెన్స్ ను బాపట్ల జిల్లా మేనేజర్, పి.బాలకృష్ణ తనిఖీ నిర్వహించి, పరికరాల పనితీరును పరిశీలించారు, క్షతగాత్రులు ఫోన్ చేసిన20నిముషాలలోపే, సంఘటన స్థలానికి చేరుకోవాలని సూచించారు, గర్భిణీ స్త్రీలను తప్పనిసరిగా అంబులెన్స్ లోనే తీసుకు వెళ్లాలని ఆశా వర్కర్లకు సూచించారు.

## పాఠశాల రికార్డుల నిర్వహణలో సంసిద్ధంగా ఉండాలి



నిజాంపట్నం, మేజర్ న్యూస్ : పాఠశాల రికార్డుల నిర్వహణలో ఆయా పాంశాలల ప్రధానోపాధ్యాయులంతా సంసిద్ధంగా ఉండాలని స్థానిక మండల విద్యాశాఖాధికారులు ఆర్. శోభాచంద్, జి. శేషుగోపాలం అన్నారు. గురువారం మండల పరిధిలోని నక్షత్రనగర్ ప్రాథమికోన్నత పాఠశాల, శారదనగర్‌లోని ప్రాథమిక పాఠశాల వార్షిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ రిజిష్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వార్షిక తనిఖీలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వసతులు కల్పనతో మెరుగైన వైద్య సేవలు



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అవసరమైన వసతులు కల్పించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. రత్నకుమారి అన్నారు. గురువారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ నూతన సభ్యుల నియామకం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి, వైద్యం, ఆరోగ్య సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసేలా అనుభవజ్ఞులను నియమించటం హర్షణీయమన్నారు. కమిటీ అధ్యక్షులుగా మంత్రి అనగాని సత్యప్రసాద్, కన్వీనర్‌గా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. రత్నకుమారి, సభ్యు లుగా ఉప్పాల వెంకట సుబ్బారావు, సోమరౌతు శ్రీనివాసరావు, ఎస్. రాజశేఖరరెడ్డి, బి. శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు.

## పరీక్షా కిట్లు పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ధూళిపూడి టిబి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న 23 మంది విద్యార్థులకు మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రేపల్లె నియోజక వర్గం తరపున రిటైర్డ్ జడ్జి కూచిపూడి ప్రసాదరావు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానో పాధ్యాయుడు మద్ది సత్యనారాయణ, ఎంఇఎఫ్ అధ్య క్షు డు నన్నిపాముల వెంకటసుబ్బ య్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు ఆదరణ పథకాలపై అవగాహన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అధ్యక్షతన బీసీ కులస్తులకు ఆదరణ పథకాలపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ రకాలైన పనిముట్లుకు సంబ ంధించిన కంపెనీలు, బాండ్లు వాటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్టెండెంట్ రజని,ఏ పి ఎం శ్రీనివాసులు రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శుక్రవారం 14 మార్చి 2025 పేజీలు 8

# 2030 నాటికి మూడు వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతి లక్ష్యం

**రాష్ట్రంలో మొదటిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన తెదేపా**

**రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్లతో రైతులకు లబ్ధి**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



సూర్యప్రతినిధి, ఒంగోలు

దేశంలోనే విద్యుత్ సంస్కరణలను మొదటిసారి అమలు చేసింది తెలుగుదేశం పార్టీనే అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఏపి అసెంబ్లీలో పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖపై జరిగిన లఘు చర్చలో భాగంగా గురువారం ఆయన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ సభ్యులకు వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలను ప్రారంభమయ్యాయని వెల్లడించారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా ఈఆర్సీని తీసుకు వచ్చింది కూడా ఏపి అని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 1.85 లక్షల కోట్ల పెట్టుబడితో అనకాపల్లి జిల్లా పూడిమడకలో 1,200 ఎకరాల్లో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టును ఎన్టీపీసీ, నెడ్ క్యాప్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2030 నాటికి మూడు వేల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు మంత్రి వివరించారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీబీజీ ప్లాంట్ల నిర్మాణంతో రాష్ట్రంలోని రైతులకు మరింత లబ్ధి చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్‌తో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.49వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 7000 మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, అదే విధంగా బ్యాటరీ స్టోరేజ్ సిస్టంను రాష్ట్రంలో తొలిసారి ప్రవేశపెడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం 55 సబ్ స్టేషన్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్నట్లు మంత్రి సభలో పేర్కొన్నారు.

**లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు -2025తో మరింత భద్రత**

ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు - 2025తో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు -2025ను ప్రవేశ పెట్టిన తరువాత ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పట్టణీకరణతో పాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్‌ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు ఎస్కలేటర్లు బిల్లు - 2025ను రూపొందించినట్లు వివరించారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల వినియోగంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని మంత్రి గొట్టిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల భద్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కొత్త బిల్లు చట్టరూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడిచేయవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లును 2024లోనే తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు.

**దివ్యాంగుల విద్య, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు**

# అందించేందుకు చర్యలేవి?

**పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుట ప్రశ్న**



ఒంగోలు, మేజర్‌న్యూస్: దివ్యాంగుల విద్య, ఉపాధి ఆధారిత ప్రోత్సహకాల అందించుటకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి విద్య, ఉపాది ఆధారిత ప్రోత్సహకాలు అందించుటకు ప్రభుత్వం గత 5 సంవత్సరాల నుండి అమలు చేస్తున్న పథకాలు, లబ్దిదారులు, కేటాయించిన వాడిన నిధులు అవగాహన పెంపు కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి బి. యల్. వెర్మ సమాధానం ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం 19-04-2017 నుండి 'రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిస్ అబిలిటీస్ ఆక్ట్ 2016' చట్టాన్ని అమలు చేస్తుంది. దివ్యాంగుల వైకల్యాలను 7 నుండి 21కి పెంచబడ్డాయని, ప్రభుత్వ ఉద్యోగాలలో 4శాతం, ప్రభుత్వ ఉన్నత విద్యాలయాలో 5 శాతం, పేదరిక నిర్మూలన, అభివృద్ధి పథకాలలో 5 శాతం రిజర్వేషన్లు కల్పించబడ్డాయని తెలిపారు. వికలాంగుల ఉపశమనం రాష్ట్రాల అంశమైనా, కేంద్రం దీనదయాల్ దివ్యాంజన్ రిహబిలిటేషన్ స్కీం క్రింద గత 5 సంవత్సరాలలో ప్రకాశం జిల్లాలో 3,157 మందికి రూ.1560 లక్షలు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 24,948 మందికి రూ.10,786 లక్షలు ఇవ్వబడ్డాయని, స్కాలర్ షిప్ స్కీం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5,867 మందికి రూ.22.12 కోట్లు ఇవ్వబడగా, నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ పథకం క్రింద రాష్ట్రంలో 1.42 కోట్ల మందికి రూ.157 కోట్లు, ప్రకాశం జిల్లాలో 5,340 మందికి రూ. 4166 లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు, దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వాలు అనేక పథకాలను కార్యక్రమాలను అమలు చేయుచున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# బర్లీ పొగాకుకు ధర ఏదీ?

**నాడు క్వింటాకు రూ. 10వేలు, నేడు రూ.3 వేలకే కొనుగోలు**

**లబోదిబోమంటున్న బర్లీ పొగాకు సాగు రైతులు- అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు బర్లీ పొగాకు మద్దతు ధరపై మాట్లాడాలి**

**ప్రకాశం జిల్లా సంయుక్త కిసాన్ మోర్చ కన్వీనర్ చుండూరి రంగారావు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బర్లీ పొగాకు ధరలు గణనీయంగా పడిపోయాయని, గత సంవత్సరం తో పోలిస్తే సగానికి సగం తగ్గిన ధరలతో బర్లీ పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని రెండు పర్యాయాలు భారత ప్రభుత్వ పొగాకు బోర్డు సభ్యులు, సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగా రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బర్లీ పొగాకు (బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ) సాగు గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం ఈ పొగాకు సాగు బాపట్ల, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలలోని పలు నియోజకవర్గాలలో ప్రధానంగా సాగు అవుతుందని,రాష్ట్రంలో బర్లీ పొగాకు సాగుకు ప్రధాన కారణం ఈ పొగాకును సిగరెట్ల తయారీలో ఉపయోగించటం, గత కొన్ని సంవత్సరాలుగా వర్జీనియా ఫ్లూ క్యూరీడ్ పొగాకు ఉత్పత్తి పలుదేశాల్లో వాతావరణ మార్పుల కారణంగా తీవ్రంగా తగ్గటం ప్రధాన కారణమన్నారు. దీంతో సిగరెట్ తయారీదారులు బర్లీ పొగాకు ద్వారా ఈ తగ్గుదల నుండి బయట పడే క్రమంలో అనూహ్య ధర ఇచ్చారన్నారు. బర్లీ పొగాకు సాగుకు కౌలు రైతులు, రైతు కూలీలు ఎగబడి సాగు చేశారన్నారు.అయితే నేడు ధరలు రాక, పెట్టిన పెట్టుబడులు నష్టపోతామని తీవ్ర మనోవేదనకు గురవుతున్న పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందన్నారు. రైతులు, కౌలు రైతులు చెబుతున్న ప్రకారం గత ఏడాది ధరల్లో సగం ధర కూడా రావటం లేదని,బ్లాక్ బర్లీ అయితే అడిగే నాథుడే లేడని వాపోతున్నారన్నారు. ఎకరా బర్లీ పొగాకు సాగుకు రూ. 1.50 లక్షలు ఖర్చయిందని, ఎకరాకు సదాసిరిన 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, వాతావరణం కారణంగా, విత్తన మూలంగా రావలసినంత తూకం రావడం లేదని, సాగు సమయంలో ప్రోత్సహించిన వ్యాపారుల తాబేదారులు ఇప్పుడు మాట మార్చి కావలసిన దానికంటే చాలా ఎక్కువ ఉత్పత్తి జరిగిందని, అందుచేత తొందరపడి అధక ధరలకు కొనుగోలు చేయవలసిన పరిస్థితి లేదని చెబుతూ రైతులను మానసికంగా దెబ్బతీసి, అతి తక్కువ ధరలకు బదులు మాట్లాడకుండా అమ్ముకునే పరిస్థితిని కల్పిస్తున్నారన్నారు. గత ఏడాది అడుగు బర్లీ పొగాకును క్వింటా రూ. 15 వేలు మేర కొనుగోలు చేశారని, అయితే అదే పొగాకును ఈ ఏడాది రూ. 3 వేలుకు మించి అడగటం లేదన్నారు. మధ్య వరస బర్లీ పొగాకును గత ఏడాది రూ. 17 వేలు మేర కొనుగోలు చేశారన్నారు.అయితే ఈ పొగాకు అమ్మకాలు ఇంకా ప్రారంభం కావలసి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుగజేసుకొని బర్లీ పొగాకు కు గిట్టుబాటు ధరలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.బర్లీ పొగాకు ధరలపై శాసనసభలో ఎమ్మెల్యేలు ప్రస్తావించి రైతులకు గిట్టుబాటు ధరలు దక్కేల ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు. సాగు సమయంలో చిలువలు పలువులుగా వర్ణించి అత్యధిక సాగుకు కారణభూతులైన వ్యాపారుల అనుచర గణాన్ని కట్టడి చేయని ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే నేడు ఈ సంక్షోభం ఆవిర్భవించింది. సంక్షోభాన్ని నివారించాల్సిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. జాప్యం జరిగితే రైతుల ప్రాణాలకు ముప్పు వాటిని ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# భూ ఆక్రమణలపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భూఅక్రమాలపై నమోదైన కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పి నాగేశ్వర రావులతో కలసి భూఅక్రమాలపై నమోదైన కేసుల విచారణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూఅక్రమాలపై నమోదైన కేసుల విచారణ వేగవంత చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కేసులకు సంబంధించి అవసరమైన డాక్యుమెంట్స్‌ను సంబంధిత రెవెన్యూ, మునిసిపల్, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సత్వరమే విచారణ అధికారులకు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలంజనేయులు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, పలువురు సిఐలు, తహసీల్దార్ వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


**పోయినది**

బాపట్ల జిల్లా, నగరం మండలం, పెదపల్లి గ్రామ కాపురస్తురాలు మద్దసాని రామా రావు గారి భార్య రామకోటేశ్వ రమ్మ అను నేను ది. 04.03. 2025వ తేదీన పొన్నూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో ద.నెం. 1543/2001 రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును సంచిలో పెట్టు తీసుకొని జిరాక్స్ కొరకు పెదపల్లి నుండి చినమట్లపూడి ఆటోలో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. సదరు దస్తావేజు దొరికినవారు ఈ క్రింది మొబైల్ నెం. 6304161938లో సంప్రదించగలరు.

# భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి రథోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: హర హర మహాదేవ శంభో శంకరా అంటూ,భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వర స్వామి వారి రథోత్సవం గురువారం అశేష భక్తజన సందోహంతో, వేదమంత్రాలతో,మేళ తాళాల నడుమ,రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని అనాది నుండి కొడాలి వంశీయులు మరియు కార్యనిర్వహణాధికారి, అద్దేపల్లి-భట్టిప్రోలు పద్మశాలియ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో,వేద పండితులైన దేవస్థాన ప్రధాన అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా వేద పండితులు దేవేరులైన ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక వాహనంపై హరహర ధ్వానాలతో తీసుకువచ్చి రథంపై ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. రథం ముందు అన్నం కుంభం పోసి అనంతరం రథాంగ హెూమము శాస్త్రవేత్తంగా నిర్వహించారు. రథం వద్ద రాష్ట్ర మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, తదితర ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్మయి చెన్నయ్య, వైస్ ఎంపీపీ కే పిచ్చయ్య శాస్త్రి, భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన రథోత్సవం రాత్రి 9 గంటలకు ముగిసింది. వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు నేతృత్వంలో చెరుకుపల్లి, నగరం,



భట్టిప్రోలు, నిజాంపట్నం, అమృతలూరు, చుండూరు, ఎస్సైలు, సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు మజ్జిగప్యాకెట్లు, భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అత్యవసర మందులు, అమ్మ భగవాన్ సేవా సమితి సభ్యులు పులిహోర ప్యాకెట్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు బూర్లే వెంకట చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో శీతల పానీయాలు భక్తులకు అందించారు. ఈ కార్యక్రమాలను దేవాలయ ట్రస్టీలు కొడాలి లక్ష్మీ కాంతారావు, రామశాస్త్రి,పానకాలరావు, శంకరరావు, కార్యనిర్వహ ణాధికారి శనగవరపు కుమార్ బాబు,అద్దేపల్లి-భట్టిప్రోలు పద్మశాలీయ యువజన సంఘం సభ్యులు పర్యవేక్షిం చారు. గుంటూరు బేతా వెంకటరావు నాటక కళామందిర్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయబారం పూర్తి నాటకం ప్రదర్శించబడింది.

# ప్రసన్నాంజనేయునికి మన్యసూక్త ఏకాదశ వారాభిషేకం





అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాం జనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం ప్రసన్నాంజనేయస్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ మన్యుసూక్త వారాభిషేకం జరిగింది. ఇదే సమయంలో కొండపైన కొలువైన లక్ష్మీనరసింహస్వామి వారికి పంచామృతాభిషేకం జరిగింది. అనంతరం ఉభయ దేవేరులను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రసన్నాం జనేయస్వామి లక్ష్మీనరసింహస్వామి ఆలయాల సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు, కార్యనిర్వహణాధికారి ఎస్.కోటిరెడ్డి ఆధ్వర్యంలో అతిథులకు, ప్రసాదాలు, శేషవస్త్ర అందించారు.

# నిఘా కెమెరాల పర్యవేక్షణలో తిరునాళ్ల



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాం జనేయ స్వామి తిరునాళ్ళకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. గురువారం తిరునాళ్ల బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.వాహనాలను దారి మళ్లించే ప్రదేశాలను, పార్కింగ్ ప్రదేశాలను, భక్తులు దర్శనానికి వెళ్లడానికి ప్రవేశ ద్వారం నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్ లను, పోలీస్ కంట్రోల్ రూమ్ ను, పోలీస్ అవుట్ పోస్ట్ ను పరిశీలించారు. ట్రాఫిక్ విధుల్లో వున్న సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఏమాత్రం ఆ జాగ్రత్తగా ఉన్న ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. దేవాలయ ప్రవేశ ద్వారాల వద్ద క్యూలైన్ లలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తోపులాటలు జరగకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా మొత్తం సుమారు 650 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

# ఇంజనీర్ బ్రహ్మం కుటుంబానికి ఆలపాటి పరామర్శ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన కోగంటి రామబ్రహ్మం(ఇంజనీర్ బ్రహ్మం)కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్రప్రసాద్ పరామర్శించారు.గురువారం వేమూరులో వారి కుటుంబాన్ని సందర్శించింది బ్రహ్మం మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఇంజనీర్ బ్రహ్మం విజిటిఎం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఇంజనీర్ గా పని చేస్తూ సేవలు అందించారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ క్రియాశీల కార్యకర్తగా ఎంతో పని చేశారని కొనిఆడారు.అలపాటితోపాటు వేమూరు మార్కెట్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు,సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు తుమ్మల బ్రహ్మం,కోగంటి శీను బాబు, తదితరులు ఉన్నారు.

# నేడు సింగరకొండ తిరునాళ్ల ప్రధాన మహెూత్సవం

- అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 5:30 నుంచి స్వామి వారి దివ్య దర్శనం
- సుమారు మూడు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా



అద్దంకి, మేజర్ న్యూస్: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ 70వ వార్షిక తిరుణాళ్ల ప్రధాన ఘట్టం శుక్రవారం జరగనుంది. దీనికోసం అన్నిరకాల ఏర్పాట్లను సంబంధిత అధికారులు సిద్ధం చేశారు. తొలిరోజు సాయంత్రం జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకాగా, రెండోరోజు సాయంత్రం జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఏర్పాట్లు పరిశీలించారు. ఏది ఏమైనా శుక్రవారం జరిగే ప్రధాన వేడుకలకు చుట్టుపక్కల జిల్లాల నుంచి సుమారు మూడు లక్షల మంది భక్తులు హాజరు అవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. బహుళ శుద్ధ త్రయోదశి నాడు ఆరంభమైన ఈ తిరుణాళ్ల ఉత్సవాలు పౌర్ణమితో ముగియనున్నాయి. తిరుణాళ్ల ప్రత్యేకాధికారి చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖరనాయుడు, చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ లు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం 5.30 గంటల నుంచి శనివారం మధ్యాహ్నం వరకు ఆలయంలో స్వామి వారి దర్శనం నిరాటంకంగా జరుగుతుందని సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు తెలిపారు. అభయాంజనేయస్వామి విగ్రహం నుంచి మూడు ఆటోలలో దివ్యాంగులను క్షేత్రం వద్దకు తరలించేందుకు సదుపాయం కల్పించామన్నారు. లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం మంగళవారం ఉదయం జరుగుతుందని ఈవో ఎస్.కోటిరెడ్డి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కొండపైకి ఉచిత బస్సులు నడుపుతున్నారు.

### నిమిషానికో ఆర్టీసీ బస్సు

తిరుణాళ్లకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ యాజమాన్యం నిముషానికో బస్సును ఏర్పాటు చేసింది. అద్దంకి డిపో నుంచి 20 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు.డీపో మేనేజరు బి.రామ్మోహనరావు తెలిపారు. దీంతోపాటు పొదిలి ఒంగోలు, నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ ఆర్టీసీ డిపోల నుంచి..శింగరకొండకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. 99 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం వెనుక, చక్రాయపాలెం మలుపు వద్ద ఆర్టీసీ తాత్కాలిక. బస్టాండ్లు నెలకొల్పారు. మద్యం దుకాణాలను ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంటాయని అధికారులు వెల్లడించారు..

# పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**బాపట్ల జిల్లా విద్య శాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం**



బాపట్ల మేజర్ న్యూస్: ఈ నెల 17 వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశాలతో అవసరమైన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాపట్ల జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో మొత్తం 16,799 (8482 విద్యార్థులు, విద్యార్థినిలు 8317) విద్యార్థులు,103 పరీక్ష కేంద్రలలో పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం లో విద్యార్థులకు కావలసిన త్రాగు నీరు, విధ్యుత్, టాయిలేట్, మెడికల్ సౌకర్యం మొదలగు వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి వారి హాల్ టికెట్ పై ఆర్ టీ సి బస్ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, సకాలంలో బస్సులు అందుబాటులో ఉండే విధంగా తగు సూచనలు చేశామని తెలిపారు. కలెక్టర్ అదేశాను సారం సమస్యాత్మక కేంద్రల వద్ద 144 సెక్షన్ విధించి సి సి కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ షాప్ లు ఉండకూడదని ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైల్ ఫోన్ అనుమతి లేదని గ్రహించాలని సూచించారు.అన్నీ వసతులు కల్పించి పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులందరు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాయాలని కోరారు.

# గృహాల నిర్మాణాల్లో ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి



బాపట్ల మేజర్ న్యూస్: పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. 2019 - 2024 మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు గృహాలు మంజూరై వివిధ దశలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి వారికి ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. గృహాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న 1.80 లక్షలు సరిపోక, వారి వద్ద వెసులుబాటు లేక ఆగిపోయిన గృహాలు జిల్లాలో సుమారు 16 వేల 85 ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం మంచి ఉద్దేశంతో బీసీ, ఎస్సీ వర్గాలకు 50 వేలు చొప్పున, ఎస్టి వర్గాలకు 75 వేలు చొప్పున అదనపు ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. ఎస్సీ,బీసీ వర్గాలకు మొత్తంగా 2.30 లక్షలు, ఎస్టి వర్గాలకు 2.55 లక్షలు మంజూరు చేయబడుతుందని తెలిపారు. ఎవరికైతే ఇళ్ళు మంజూరు చేయబడ్డాయో ప్రతి మహి ళకు సెర్ప్ నుండి లక్ష రూపాయలు రుణం ఇవ్వబడు తుందని అన్నారు. మొత్తంగా ఎస్సీ, బీసీ వర్గాలకు 3.30 లక్షలు, ఎస్టి వర్గాలకు 3.55 లక్షలు మంజూరు చేయబడుతుందని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా మీడియా ద్వారా తెలియజేయాలని, ప్రజా ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని వారి సహాయంతో వారి వద్దకు వచ్చే ప్రజలకు అవగా హన కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు పాల్గొన్నారు.

# 9వ తరగతి విద్యార్థిని చంద్రికకు రాష్ట్రస్థాయి ర్యాంక్



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరులోని మహాత్మ జ్యోతిరావు పూలే వెనకబడిన తరగతుల వెల్ఫేర్ మహిళా రెసిడెన్షియల్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కే.చంద్రికకు 51వ, మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా గురువారం గుంటూరులోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో చంద్రికకు ధ్రువీకరణ పత్రంతో పాటు, సన్మానించారు. చంద్రికకు రాష్ట్ర ర్యాంకు రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.భ్రమరాంబ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

### – ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నియోజకవర్గ ప్రజలకు ఒంగోలు శాసన సభ్యులు హోలీ శుభాకాంక్షలను తెలియ జేశారు. పచ్చటి పొలాలకు, అందమైన జీవనానికి ప్రతీక హెూళీ పండుగ. ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను నింపాలని సత్సంగతి, శుభాభివృద్ధి మరియు సంతోషంతో మీరు అనుకున్న లక్ష్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# నేడు 'ఛలో పిఠాపురం'

**జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు విశేష స్పందన**

**షేక్ రియాజ్ సారథ్యంలో జిల్లాలో కదిలిన జనసైన్యం**

**ఒంగోలు నగరం నుంచి భారీగా కదిలిన బస్సులు, కార్లు**

**చరిత్రలో నిలిచిపోయేలా పిఠాపురం సభ : షేక్ రియాజ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు పిఠాపురం ముస్తాబైయ్యింది. పార్టీ అధినేత, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పిలుపుతో ఉమ్మడి ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సారథ్యంలో 'ఛలో పిఠాపురం' అంటూ జనసైనికులు కదం తొక్కారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గ నేతలతో కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ గురువారం అర్ధరాత్రి నుండి వాహనాలు ద్వారా పిఠాపురం సభకు బయలు దేరారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో భారీ సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభి మానులు బయలుదేరారు. షేక్ రియాజ్, కంది రవి శంకర్ సమన్వ యంతో ఒంగోలు నుండి సుమారు 20 బస్సులు, 100 కార్లలో పిఠాపురం సభకు గురువారం అర్ధరాత్రి బయలుదేరి వెళ్లారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా 12వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను అధినేత పవన్ కల్యాణ్ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ తెలిపారు. గత రెండు రోజుల నుండి సభ ఏర్పాట్లను షేక్ రియాజ్‌తో పాటు కంది రవి శంకర్ కూడా పర్యవేక్షణలో ఉన్నారు.

## సమగ్ర సమాచారాన్ని సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈ నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు శాఖల వారీగా సమాచారాన్ని ఈ నెల 17వ తేదీలోగా తనకు సమర్పించాలని అన్ని శాఖల ఉన్నతాధికారులను కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ నెల 24, 25వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారుల తో గురువారం ఆమె ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో పిపిటి ద్వారా వివిధ అంశాలను, ముఖ్యంగా జిల్లాలోని పరిస్థితులను బట్టి టాప్-5 శాఖలకు సంబంధించిన వివరాలను, ప్రస్తుత సమస్యలు, మూడు నెలలలోగా వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలను వెల్లడించాల్సి ఉన్నందున సమగ్ర సమాచారాన్ని తనకు అందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు. మూడో శనివారం సందర్భంగా ఈ నెల 15వ తేదీన నిర్వ హించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతి నిధులను, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సిపివో డి. వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంతోషకర వాతావరణంలో హోలీ జరుపుకోవాలి : ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజ లందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరించకుండా ఇబ్బంది కలిగిం చకుండా పండుగ జరుపుకోవాలన్నారు. ఎవరైనా కించపరిచేలా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయ డం లేదా ఏవేని సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. ఇలాంటి పండుగ పర్వదినాల సందర్భంగా ముఖ్యంగా యువత ఆద ర్శంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహ నాలపై వేగంగా, సైలెన్సర్లు తొలగించి పెద్ద శబ్దాలు చేసుకుంటూ వెళ్ళరాద న్నారు. ఎదుటివారిని ఇబ్బంది కలిగిం చవద్దని, మహిళల పట్ల మర్యాదగా ఉండాలని తెలిపారు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యం గా ప్రవర్తించిన, మహిళలను వేదింపు లకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిం చారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## యువ రచయితలుగా మారిన కమలా విద్యార్థులు

### – పుస్తక ఆవిష్కరణలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కమలా హైస్కూలు (సి.బి.ఎస్.ఇ), మార్కాపురం నందు 8వ తరగతి విద్యార్థులు వివిధ అంశాల మీద 35 పుస్తకాలు రచించడం జరిగింది. గురువారం ప్రతిభను గుర్తించి 'పుస్తక ఆవిష్కరణ' కార్యమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన గావించి తదనంతరం విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పుస్తకాలు రచించడం అనేది అంత సులువైన విషయం కాదని, కమలా హైస్కూలు విద్యార్థులు పుస్త కాలు రచించడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పి.పవన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.సింధుజ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## క్రీడల్లో ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాల విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. డాక్టర్ నంద మూరి తారక రామారావు ఆరోగ్య విశ్వవిద్యాల యపు ఇంటర్ కాలేజ్ పోటీల్లో బాస్కెట్‌బాల్ విభాగంలో ఒంగోలు వైద్య కళాశాల టీం 3వ బహుమతిని సాధించారు. విజయవాడలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి నుంచి బహుమతిని అందుకున్నారు. ఈ సందర్భంగా టీం సభ్యులను ప్రిన్సిపాల్ డా. ఏడుకొండల రావు అభినందిం చారు. ట్రోఫీను ఆయనకు అంద చేశారు. టీం సభ్యులను అభినందించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, పీడీ రాధాకృష్ణ తదితరులున్నారు. ఈ విజయంతో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, ఒంగోలు బాస్కెట్‌బాల్ బృందం తమ ప్రతిభను మరోసారి సత్తా చాటింది అని, పలు రంగాల్లో విద్యార్థులు ప్రగతి చూపడం శుభ పరణామమని డా. ఏడుకొండల రావు అన్నారు.

## డిజే సహకారంతో మట్టి ఖర్చులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం

ఒంగోలు, మేజర్‌న్యూస్: 29వ డివిజన్లో తెలుగుదేశంపార్టీ సానుభూతి పరుడు తిరుమల శెట్టి సీతారామయ్య స్వర్గస్తులైయ్యారు. స్థానిక కొణిజేడు బస్టాండ్ వద్ద వారి నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను డివిజన్ అధ్యక్షుడు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి బూత్ ఇంచార్జ్, గుంజి విజయలక్ష్మిలు పరామర్శించారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం వారి భార్య తిరుమలశెట్టి పద్మకి రూ.10,000లు అందజేశారు.



## డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా: ఎస్పీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యాప్ చేయడానికి చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ ఏ. ఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు, ట్రాఫిక్ నియం త్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఒంగోలు చెందిన ఒక్కంటి నవీన్ రుద్ర, బిందు హేచరీ, ఈత ముక్కల అనే వ్యక్తి, అర్థవీడుకు చెందిన సీడ్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్‌కె జిలాని గెలిమిరెడ్డి తిరుపతి రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అత్యాధునిక సాంకేతికత కూడిన డ్రోన్ కెమెరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తంగిరాలపల్లె పాఠశాల హైస్కూల్‌గా అప్ గ్రేడ్‌పై హర్షం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్:మండలంలోని తంగిరాలపల్లి హైస్కూల్‌గా అప్ గ్రేడ్ చేయడానికి సహకరించిన ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబుకి, కలెక్టర్ తమీమ్ అన్సారియాకి, సంబంధిత అధికారులకు తంగిరాలపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కొలలపూడిలో సిమెంట్ రోడ్, డ్రైనేజీకి శంకుస్థాపన



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొలలపూడిలో కొండమీద బజారుకు సిమెంట్ రోడ్, సైడ్ కాలువ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన జరిగింది. యన్.ఆర్.జి.ఎస్ నిధులు 15 లక్షలు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంజూరు చేయడంతో శంకుస్థాపన జరిగింది. నిధులు మంజూరు చేయటం పట్ల గ్రామస్తులు ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పి.ఆర్.ఏ.ఈ శాస్త్రి, సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, తాటి నాగేశ్వరరావు, నాగార్జున, కొండల రావు, చిన్న, వసంతరావు, బొడ్డు మోహనరావు, యల్లమంద, శ్రీను సాంబయ్య, వెంకటేష్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 26 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియో జక వర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా నియో జకవర్గంలోని 26 మందికి మొత్తం రూ.42,12, 564ల చెక్కులను ఎరిక్షన్ బాబు అంద జేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్నవారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎరిక్షన్ బాబుకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 16న రాష్ట్రీయ స్వయంసేవక సంఘకాశీనాయన శాఖ వార్షికోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ స్వయంసేవక సంఘ గత 100 సంవత్స రాలుగా క్రమశిక్షణ, అనుశాసనం, దేశభక్తి, జాతీయ భావన, వ్యక్తులు నిర్మాణం చేయుచున్నది. ఈ పనికి సంఘ శాఖలో శరీర వ్యాయామంతో పాటు దేశభక్తిని ప్రబోధించే అనేక అంశముల అభ్యాసంతో యోగ్యమైన వ్యక్తులు తయారవుతున్నారు. మన శాఖ వార్షికోత్సవ మునకు మిమ్మలను సకుటుంబ సమేతంగా ఆహ్వానిం చుచున్నాము ప్రతి హిందువు బంధువు అందరూ తప్పని సరిగా హాజరవ్వాలి స్థలము గిద్దలూరు కాశి నాయన ఆశ్రమము ఈ నెల 16వ తేది ఆదివారం ఉదయం 7 గంటలకి హాజరు కావాలని ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ గిద్దలూరు టౌన్ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు హెూలీ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి హెూలీ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. హెూలీ అనేది ప్రేమను, ఐక్యతను, సకల సంతోషాలను పంచుకోవడా నికి ప్రతీక అనే విధానం గురించి చాలా చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి వెంకటలక్ష్మి, పర్వీన్, మంజు, రేఖ, అంజలి, రిహానా, సువర్ణ, కమరునిస, రషీదా, హస్మానా, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొగాకు కిలో అత్యధిక ధర రూ.250లుగా నమోదు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పాలకేంద్రం సమీపంలో గల ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రంలో గురువారం జరిగిన వేలంలో యధావిధిగా పొగాకు కిలో ఒకటికి అత్యధిక ధర 280 రూపాయలు లభించినవి. చిలంకూర్ క్లస్టర్ పరిధిలో గల 132 పొగాకు చెక్కులను వేలానికి అనుమతించారు. వీటిలో 85 చెక్కులు విక్రయాలకు గురైనవి. 47 పొగాకు చెక్కులు వివిధ కారణాలచే తిరస్కరింపబడినవి. కనీస ధర 270 రూపాయలు పలికినవి. సరాసరి ధర రూ.277.91 పైసలు లభించాయి. వేలంలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. వేలాన్ని నిర్వహణ అధికారి ఎం.రవికాంత్ పర్యవేక్షించారు.

## నామినేషన్ దాఖలు చేసిన తాండ్ర, సూరెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సారి ఎన్నికల ద్వారా రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు కోసం జరుగుతున్న మాజీ సైనికుల ఎన్నికలలో స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి గా ఆంధ్రప్రదేశ్ నావల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ సూరెడ్డి శివ కుమార్ లు పోటీ చేస్తూ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారిగా నియమింపబడిన కే గోవిందరావు కు అందజేశారు.రాష్ట్రంలో తొలిసారి జరుగుతున్న మాజీ సైనికుల ఎన్నికలను విజయవాడ లోనీ ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్ లో ఈ నెల 23 వ తేదీన నిర్వహించబడతాయి అని, మార్చి 7 వ తేదీన నోటిఫికేషన్ విడుదల కాగా 13 మార్చి 2025 తో నామినేషన్ లు వేయుటకు చివరి తేదీ గా నిర్ణయించినట్లు సమాచారం. స్టేట్ ప్రెసిడెంట్, సెక్రటరీ అభ్యర్థులు గా గురువారం నామినేషన్ దాఖలు చేసిన తాండ్ర, సూరెడ్డి లకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు, మాజీ సైనిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు అన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో హెూలీ జరుపుకోవాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు సూచించారు. రేపు జరగబోయే హెూలీ పండుగను పురస్కరించుకొని గురువారం జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తెలిపారు.హెూలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామన్నారు. ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలలో, దేవాలయాల వద్ద మసీదుల వద్ద పోలీస్ పికెట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే వాహన చోదకులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న, అత్యవసరంగా పోలీస్ సహాయం కావలసి ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100/112 లకు (లేదా) స్థానిక పోలీసులకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంటాయని తెలిపారు.

## గ్లకోమాపై విద్యార్థులకు అవగాహన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్లకోమా వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.జి.కె.మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్లూకోమా వ్యాధిపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గ్లకోమావ్యాధి వారోత్సవాలు ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. 2025 సంవత్సరపు గ్లకోమావ్యాధి వారోత్సవాల ముఖ్య ఉద్దేశము గ్లూకోమా వ్యాధి రహిత ప్రపంచ కొరకు ప్రతి ఒక్కరు ఐక్యమత్యముగా ఉండాలి. కంటి దృష్టి లోపం ఏర్పడిన వెంటనే కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని, చికిత్సలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా మార్చినెల 31వ తేదీ వరకు డా. జీకే మోహన్ రెడ్డి కంటి ఆసుపత్రి యందు బి.పి. షుగర్ వ్యాధి కలవారికి ఉచితంగా కంటి స్కానింగ్, గ్లూకోమా వ్యాధి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడును సంప్రదించవలసిన వారు 98497 65355 అనే మొబైల్ నెంబర్‌కు ఫోను చేయవలెను. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ కంటి దృష్టి లోపాలు ఏర్పడిన వెంటనే కంటి పరీక్షలు నిర్వహించుకొని సరైన చికిత్సలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరెడ్డి, ఆదిలక్ష్మి, కరుణాకర్ ,శ్రీనివాసులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పీరయ్య, విద్యార్థులు తదితరతులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఉచిత రక్త పరీక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న శ్రీరామ శ్రీనివాసులు చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని 50 మంది గిరిజన గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి వారికి ఐరన్ సిరప్ లు ప్రోటీన్ పౌడర్‌లు ఉచితంగా అందచేశారు. అనం తరం 100 మందికి భోజనాలు ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దోర్నాల సి.హెచ్.సి సీనియర్ వైద్యుడు డాక్టర్ ఆంజనే యులు, చింతల వైద్యాధికారి డాక్టర్ యం.యాగ్నిక్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఐరన్ అవశ్యకత ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా చింతల ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులుని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం చింతల సి.హెచ్.ఓ పి.మంత్రు నాయక్ అధ్య క్షతన జరిగినది.ఈ కార్యక్రమంలో పి.హెచ్ యన్.సూర్య కుమారి, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగని ప్రభుత్వ భూమి ఆక్రమణ



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోట్రా వుపాడు రెవెన్యూ పరిధిలోని గోపాలపురం గ్రామంలో ప్రభు త్వ భూమి ఆక్రమణ కొనసాగుతూనే ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ భూమిని చదును చేసి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. రెవిన్యూ శాఖలోని లొసుగులను ఆసరాగా చేసుకొని కబ్జాదారుడు అక్రమనకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. గోపాలపురం గ్రామంలోని సర్వేనెంబర్ 167/3లో 91 సెట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. సమీప గ్రామస్తుడు ఒకరు యదేచ్ఛగా చదును చేసి కంచె ఏర్పాటు చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం అన్నారు. గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు అదేవిధంగా సి.ఎస్.పురంనకు చెందిన పఠాన్ ఖాజారం తుల్లా సమకూర్చిన పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో భయాందోళన చెందకుండా పరీక్షలు ధైర్యంగా రాయాలని పరీక్షల్లో ముందుగా ప్రశ్నపత్రంలో వచ్చినవాటికి జవాబు రాసుకుని మిగతా ప్రశ్నలకు ఆలోచించి రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 6 సెంటర్లలో మొత్తము 825 మంది విద్యార్థులు ఈ నెల 17 నుండి పరీక్షలు వ్రాయబోవుచున్నారుని ఎంఈఓ జీ.సుబ్బయ్య తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు రూమ్‌లో వెంటిలేషన్, ఫ్యాన్స్, మల్లాలు మంచినీటి సదుపాయం మరుగుదొడ్లు సదుపాయం, మొదలగు ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రభుత్వం పరీక్షలు నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్‌లను, ప్రభుత్వ అధికారులను, ఇన్విజిలేటర్‌ను నియమించడం జరిగిందని ఎంఈఓజీ సుబ్బయ్య, ఎల్.సుధాకర్ తెలిపారు.

## బాబా ఆలయంలో అన్నదానం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు గురువారం మధ్యాహ్న హారతి అనం తరం 400 మందికి అన్న ప్రసాద విత రణ కార్యక్రమం జరిగినది. కార్యక్ర మానికి ప్రకాశం జిల్లా శిరిడి సాయి మందిరాల సమాఖ్య ట్రెజరర్ దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు మరియు కుటుంబ సభ్యులు సహకా రాన్ని అందించారు. ప్రతి గురువారం జరిగే ఈ వితరణ కార్యక్రమానికి భక్తు లు సహకరించాలని ఆలయ అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వి.సి.రామశాస్త్రి, ఈర్ల గురవయ్య, శ్రీరాం మురళి, వాగిచర్ల వెంకటేశ్వర్లు, సాయి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నాట్స్ సంబరాలకు కదిరిని ఆహ్వానించిన పాములపాటి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అమెరికా లోని ఫ్లోరిడా నగరంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) ఆధ్వర్యంలో జూలై 4,5,6 తేదీల్లో నిర్వహించే తెలుగు సంబరాలకు కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావును నాట్స్ అధ్యక్షులు పాములపాటి మదన్ కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి తప్పనిసరిగా రావాలని కోరారు. గురువారం శీలంవారిపల్లెలో క్యాంపు ఆవరణలో కదిరిబాబురావును కలిసిన పాములపాటి మదన్ కలిసి అత్యంత వైభవంగా తెలుగు సంబరాలను నిర్వహిస్తున్నట్లు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావును కలిసినవారిలో పాములపాటి మదన్, సి.ఎస్.పురం ఉపసర్పంచ్ పి.నరసయ్య, గ్రంధి హేమసుందరం, నాయుడు నారాయణ, కదిరి రమణయ్య, తోట వెంకటేశ్వర్లు, యం. కాశిరెడ్డి, చావా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో భోజనాన్ని పరిశీలించిన పివి కృష్ణారావు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణం లోని తర్లపాడు రోడ్డులో గల అన్న క్యాంటీన్‌ను గురువారం బిజెపి అసెంబ్లీఇంచార్జ్ పి.వి.కృష్ణారావు వారి బృందంతో కలిసి సందర్శించి అక్కడ ప్రజలకు అందిస్తున్నటువంటి భోజనం పరిశీలించారు. పి.వి.కృష్ణారావు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తూ అక్కడ ఉన్నటువంటి సిబ్బందిని అడిగి అక్కడ ఉన్న అవసరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటిలో ప్రజలు తినటానికి భోజనం టేబుల్స్, చిన్నపిల్లల టేబుల్స్, ఇన్వర్టర్, మంచినీటి కొరకు పది వాటర్ బబుల్స్ అవసరమని తెలుసుకోవడం జరిగింది వీటన్నిటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే ఏర్పాటు చేస్తామని బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొదర్తి ఆంజనేయులు, మద్దెల లక్ష్మి శివప్రసాద్, జి.నతీష్, ఎం.రామకృష్ణ, కే.వెంకట్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తిలో పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్

### మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య



చీమకుర్తి, మేజర్ న్యూస్: పట్టణ ప్రజలకు తెలియజేయడమేమనగా 2024-25వ ఆర్థిక సంవత్స రానికి పురపాలక సంఘా నికి చెల్లించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీస్థలం పన్నులు చెల్లిం చుటకు గాను రేపు (శుక్ర వారం హోలీ పర్వదినం) అయినను చీమకుర్తి పురపాలక సంఘ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పుర పాలక సంఘానికి చెల్లించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా మున్సిపల్ కమిషనర్ వైరామకృష్ణయ్య కోరారు.

## కవయిత్రి మొల్లమాంబ నూతన విగ్రహావిష్కరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: 16వ శతాబ్దపు ప్రముఖ కవయిత్రి మొల్ల రామాయణంను రచించిన మొల్లమాంబ నూతన విగ్రహం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్‌లో గల హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్ ఎదుట ఏర్పాటు చేశారు. ఆనూతన విగ్రహాన్ని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతమ్మ ప్రారంభించి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులు

టంగుటూరు, మేజర్ న్యూస్: నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ యం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, పశుగణాభివృద్ధి సంస్థ, సు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దేశీయ లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేటి లేగ దూడలే రేపటి పాడి పశువులని వాటి సంరక్షణతోనే పాడి లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ బేబీ రాణి మాట్లా డుతూ దూడల ఆరోగ్య నిర్వహణకు రైతులు శాస్త్రీయ పద్ధతులు తీసుకోవాలని తెలిపారు. ప్రకాశం జిల్లా పశు



గణాభివృద్ధి సంస్థ నిర్వాహణ అధికారి డాక్టర్ సిహెచ్. చంద్రశేఖరరావు మాట్లా డుతూ పెయ్యా దూడలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యంతో పశువులకు కృత్రిమ గర్భ ధారణ చేయించాలన్నారు. ఈ ప్రదర్శనలో 70 దూడలు పాల్గొనగా వాటికి వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఒంగోలు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ బాబు, టంగుటూరు సహాయ సంచాలకులు డాక్టర్ కసుకుర్తి సుధీర్‌బాబు, కొణి జేడు పశు వైద్యాధికారి డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ అనిల్, పశు వైద్య సిబ్బంది శివ, కిషోర్, గోపి, సుబ్బారావు, వనజ, ఫార్మా కంపెనీల ప్రతి నిధులు, రైతులు పాల్గొన్నారు.

## మాలల సాంస్కృతిక కళా జాతరాలను జయప్రదం చేయండి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి చేనేత సొసైటి ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల.వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్ష మాల కుటుంబాలు హిందూ సాంప్రదాయ కళలపై ఆధా రపడి జీవిస్తున్నారని,వీరికి ఈరోజు వరకూ ప్రభుత్వాల నుండి ఎటువంటి ఆదరణ,పథకాలు అందలేదని అన్నారు. వీరికి ప్రభుత్వాల నుండి పెన్షన్స్,పక్కా గృహాలు, ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని,డిమాండ్ లతో మార్చి16వ తేది ఆదివారం సాయంత్రం 4గం.కు, ఒంగోలు నెల్లూరు బస్టాండ్ దగ్గర వున్న అంబేద్కర్ కళా ఆడిటోరియంలో జరుగు మాలల సాంస్కృతిక కళా జాతరాలను అన్నివర్గాల వారు కుటుంబ సమేతంగా, వచ్చి తిలకించి కళాకారులను ప్రోత్సహించి, జయ ప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయఅధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, కార్యక్రమం నిర్వాహకులు, మాలమహా సభ వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల కృష్ణ, ఎస్ ఎన్‌పాడు నియోజకవర్గ మాలమహాసభ కన్వీనర్ వేమా బాలకోటి, కో-కన్వీనర్ రామాంజి, మాలపెద్దలు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం భవిత కేంద్రంలో విద్యార్థులకు మండలంలోని పెదగోగులపల్లె గ్రామానికి చెందిన విశ్రాంతవైద్యులు ఏలూరి రాజేంద్రప్రసాద్ తనతల్లి జ్ఞాపకార్థం దుప్పట్లు, పండ్లు అందజేశారు. గురువారం స్థానిక భవితకేంద్రంలో పిల్లలకు అందజేసిన అనంతరం పలువురు మాట్లాడుతూ భవిత కేంద్రం పిల్లలకు వసతుల కల్పనకు సహకరించడం అభినందనీయమని అదేవిధంగా అవకాశం ఉన్న ప్రతిఒక్కరు వికలాంగుల సంక్షేమానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాత ఏలూరి రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మురళి, వైద్యసిబ్బంది, భవిత కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

## 15 నుండి ఇంటింటికి రెవెన్యూ కార్యక్రమం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీలోని వార్డుల్లో ఈ నెల 15 నుండి ఇంటింటికి రెవెన్యూ కార్యక్రమంను చేపట్టినట్లు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలును పరిష్కరించాటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తహసీల్దార్ తెలిపారు.

15న ఒకటో వార్డు, 17న 2వ వార్డు, 18న 3వ వార్డు, 20న వార్డు,4 వార్డు, 22న 5వ వార్డు, 24న 6వ వార్డు, 25న 7వ వార్డు, 27న 8వ వార్డు, 29న 9వ వార్డు, ఏప్రిల్ 1న 10వ వార్డు, 3న 11వ వార్డు, 7న 12వ వార్డు, 8న 13వ వార్డు, 10న 14వ వార్డు, 15న 15 వార్డు, 17న 16వ వార్డు, 19న 17వ వార్డు, 21న 18వార్డు, 22న 19వ వార్డు, 24న 20 వార్డులలో రెవిన్యూ అధికారులు పర్యటిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ప్రజలను కోరారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందచేత

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లె గ్రామంలో పూర్వ విద్యార్థి రాము నాయక్ నేడు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చదువుకున్న స్కూలు మన స్వగ్రామాన్ని ఎప్పుడూ మరిచిపోవద్దని ప్రతి ఒక్కరూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధా



నోపాధ్యాయులు బాల గురువులు, బాదూర నాయక్, సిఆర్‌పి షణ్ముఖ నాయక్, రాజేష్ నాయకులతో పాటు గ్రామ పెద్దలు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## కర్ణ నరసింహారెడ్డిని పరామర్శించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 30వ బ్లాక్ నందు కర్ణ నరసింహారెడ్డి శస్త్ర చికిత్స చేయించు కుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు నరసింహారెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించి డాక్టర్లు తెలిపిన సూచనలు తీసుకోవాలని కోరారు.

## బధిరుల పాఠశాలలో అన్నదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్.కెఆర్. బాధిరుల పాఠశాలలో గురువారం అన్నదానం కార్యక్రమం సాయిబాబా మందిరం, చీమకుర్తి వారి ఆధ్వర్యంలో జరిగింది. సాయి పాదాసేవకులు గోగినేని నాగయ్య ధర్మపత్ని రమాదేవి, వ వా రికుమారు లు మహేష్ ధర్మపత్ని ప్రత్యూష, కుమార్తె ఇషిత, గోగినేని వెంకట సుబ్బారావు ధర్మపత్ని సాయినీహారిక కుమారుడు రుద్రమచౌదరి ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం ట్రస్ట్ సభ్యులు మావిళ్లపల్లి వెంకటేశ్వర్లు, చదలవాక ప్రసాదరావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. అంజిరెడ్డి, దేవస్థానం అర్చకులు వి. వెంకటాచార్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: తొలి తెలుగు కవయిత్రి స్వర్గీయ మొల్లమాంబ జయంతి వేడుకలను సంతమాగులూరుశాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలి

కొండపి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని కొండపి ఎంపీడీవో రామాంజనేయులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీడీవో రామాంజనేయులు గురువారం మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్య దర్శులతో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మీద సమీక్ష సమా వేశం నిర్వహించారు. వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎదురులేకుండా చూడాలన్నారు. అదేవిధంగా పారిశు ధ్యం సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా నిర్మమహేశ్వరస్వామి తెప్పోత్సవం

## 90 ఏళ్ల తర్వాత తొలిసారిగా నిర్వహణ

## ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


## భక్తపారవశ్యంలో తరించిన భక్తులు








పొదిలి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి ఆలయానికి అనుసంధానమైన వాసవి షాపింగ్ కాంప్లెక్స్‌లోని కోనేరులో తెప్పోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పోత్సవాన్ని ప్రారంభించారు. ఉభయదాతలు గునుపూడి చెంచు సుబ్బారావు, సునీత, గునుపూడి భాస్కర్, మాధవి, గునుపూడి మధుసూదన్‌రావు, వెంకట పద్మావతి దంపతులు, భవాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. 90 ఏళ్ల తర్వాత తొలిసారిగా స్వామివారి తెప్పోత్సవం నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈవో నర్రా నారాయణరెడ్డి, శివాలయం ప్రతిపాదిక చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెప్పోత్సవం నిర్వహించేందుకు అన్ని విధాల సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముళ్ళ ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కొనక్కన మెట్ల మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు, తానికొండ వెంకటరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పొల్లా నరసింహారావు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ముని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండువగా ఉష్ట్ర వాహన సేవ





అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ వార్షిక తిరునాళ్ళలో రెండోరోజు రాత్రి ఉష్ట్ర వాహన సేవ జరిగింది. ప్రత్యేక వాహనం పై సువర్చలా సామెత ప్రసన్నాంజనేయ స్వామి వారిని వుంచి మాడ వీధుల్లో ఊరేగించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఉత్సవం నిర్వహించారు. బాపట్ల శంకర్ వేద విద్యార్థులు, అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.







## కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మొల్ల జీవితం అందరికి ఆదర్శనీయం ..గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖ గ్రంథాలయంలో కవయిత్రి మొల్లమాంబ 585 జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్ర పటానికి పుష్ప అలంకరణ గావించి, ఈ సందర్భంగా గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి మాట్లాడుతూ తొలి కవయిత్రి మొల్ల జీవితం అందరికి ఆదర్శనీయమని, శతాబ్దాల నుంచి తెలుగు కన్నడ రాష్ట్రాలకు సన్నిహిత సంబంధాలతో మల్లె మొగ్గ లాంటి సరళమైన అందమైన పదాలతో అందరికి అర్థమయ్యేలా మొల్ల రాసిన రామాయణ ఉంటుందని,రాజుల సహకారం లేకుండా ఒక కావ్యం కూడ రాయలేని రోజుల్లోనే రామాయణం రచించి శ్రీరాముడికే అంకితం ఇచ్చిన ధీర వనిత మొల్ల మాంబ అన్నారు. ఈ కార్యక్రమంలో విశాంత్ర ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి. శాలివాహన సంఘ నాయకులు పారలీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు పాల్గొన్నారు.

## ప్రజలను జాగృతం చేసిన రాయప్రోలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో ప్రజలను జాగృతం చేశారన్నారు ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. రాయప్రోలు సుబ్బారావు 133 వ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ మహాకవి రాయప్రోలు సుబ్బారావు ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని అంటూ నినదించారు. తెలుగు జాతి అన్నా,తెలుగు భాష, తెలుగు సంస్కృతి అన్నా ఆయనకు వల్ల మాలిన అభిమానం. తెలుగు తల్లి అనే భావనకు ఆయనే ప్రాణం పోశారు. ఆ విధంగా బాపట్ల ను తెలుగు తల్లి పుట్టినిల్లు గా తీర్చిదిద్దారు. తన ప్రబోధ కవిత్వంతో రాయప్రోలు ఆంధ్రులలో ఐక్యత తెచ్చారు. ఆంధ్ర కవిత్వం పై అధునాతన ముద్ర వేసిన వారిలో రాయప్రోలు అగ్రగణ్యులు.అమలిన శృంగార భావనకు ఆయన శ్రీకారం చుట్టారు. నవ్య కవిత్వ ప్రవక్తగా, అభినవ నన్నయగా ఖ్యాతి గడించారు అని తెలియ జేశారు. హెచ్ ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు బుజ్జి, శ్రీదేవి, పూర్ణశంకరరావు, శ్రీనివాస్, సత్యనారా యణ,సుబ్బారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నాగులు పార్థివదేహానికి ఎమ్మెల్యే చంద్రశేఖర్ నివాళి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన కర్లకుంట సుబ్బయ్య భార్య నాగులు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ నాగులు పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ వెంట మాజీ ఎంపీపీ కొట్ల సుబ్బారెడ్డి మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ శరభా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు గంట పెద్ద నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ ఏడుకొండలు, మరికొందరు వైసీపీ మండల నాయకులు ఉన్నారు. సుబ్బయ్యను పరామర్శించారు. సుబ్బయ్యకు మనో ధైర్యాన్ని కల్పించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# సహజ సబ్బుల తయారీ రెండో రోజు శిక్షణ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారు ఐ సి ఏ ఆర్- షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో రెండవ రోజు అనగా గురువారం నాడు సహజ సబ్బుల తయారీ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన డాక్టర్ ఇ గౌతమి ప్రధాన పరిశోధకురాలు, సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్ %డ% కె సౌజన్య సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం రెండవ రోజులో భాగంగా ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ ఇ గౌతమి మాట్లాడుతూ వంద మంది గ్రామ ప్రజలకు శిక్షణను ఇస్తారని, వారు స్వయంగా సబ్బులను తయారు చేయొచ్చునని తెలిపారు. కృత్రిమంగా చేసిన సబ్బులు వాడకుండా సహజంగా సబ్బుల తయారీ చేసుకుని చర్మవ్యాధులు రాకుండా చూసుకోవచ్చునని బ్లిస్ బ్లూమ్ హెర్బల్స్ లక్ష్మి సోము తెలిపారు. గృహిణులకు ఒక యూనిట్ పెట్టడానికి చదువు, ఆర్థిక స్థోమత గాని అవసరం లేదు అని తెలిపారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ బెల్లంపల్లి నాందేవ్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న మహిళలకు బ్యాంకు లోన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 124 మంది గ్రామస్తులు పాల్గొని సహజ సబ్బుల తయారీ శిక్షణ పొందడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ ఉత్పత్తి, జీవనోపాధి మెరుగుదల కొరకు రెండవ రోజు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, యూనియన్ బ్యాంక్ ఎల్డీఎం శివకృష్ణ, ఈతేరు గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పూర్వం మహిళలు బయటకు రాలేని సమయంలో ఒక మహిళగా బయటకు వచ్చి విద్యనభ్యసించి వాల్మీకి రామాయణ మహా గ్రంథాన్ని తెలుగులోకి అనువదించిన గొప్ప మహిళా కవయిత్రి మొల్లమాంబ అని శాలివాహన సంఘ నాయకులు కొర్రపాటి ఓబులేసు అన్నారు. ఆయన అధ్యక్షతన స్థానిక ఎంజీఆర్ కళ్యాణ మండపంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్ పట్నం నరసింహం మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తేనెలొలికే అచ్చమైన తెలుగులో రచించిన ఖ్యాతి మహా కవయిత్రి మొల్లమాంబకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకమరావు ,గొట్టం అంజి కుమార్, చీమలదిన్నె మాధవ, అబ్బూరి రామయ్య,దగ్గుపాటి మహాలక్ష్మమ్మ, బాపనపల్లి మాల్యాద్రి,పిడతల తిరుపతయ్య, డివి నారాయణ, చిరంజీవి, మాలపాటి సంజీవయ్య, సిద్దు చేత రాజు పల్లి బాలకోటేసు, ధనుంజయ్, సుధాకర్, కొర్లపాటి నవీన్ శాలివాహన మహిళలు, మరియు బీసీ సంఘ నాయకులు పళ్ళ మాలకొండయ్య, దేవరాజు గట్టు శివ కాశయ్య, దేపూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి చిన్న కాశయ్య, వెనిచర్ల శ్రీనివాసులు, చింతలపూడి వాసు, ఈర్ల విజయరామరాజు, చింతలపూడి సాగర్, బొప్పరాజు సుబ్బారావు, కండ్లకుంట గురు ప్రసాద్, సిద్ధాంతి బారాయి మామ్, పొట్టేళ్ల మాలకొండయ్య, కోమటిగుంట బాబురావు, సిగ కృష్ణారావు, చింతలపూడి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరులో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెసుపార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బుధవారం రాత్రి బెంగుళూరు నగరంలో బెల్లందూర్ ప్రాంతంలో మండలం లోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్) వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు అభిమానుల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా ముత్యాల, భూమిరెడ్డి కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాలు అన్నివర్గాల అభివృద్ధి కోసం వైసీపీని స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు కష్టాలు క్షేత్రస్థాయిలో తెలుసుకుని అఖండ ఘనవిజయం సాధించి అధికారం చేపట్టారని అన్నారు. అదేవిధంగా వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి చేయూతనిచ్చి అర్హత కలిగిన ప్రతికుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి రాష్ట్రప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వైసిపిని మరింత బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని నాయకులు కార్యకర్తలు అభిమానులు సమిష్టిగా కలిసిమెలిసి వైసిపిని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, సన్నపురెడ్డి శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుధాకరరెడ్డి, విష్ణురెడ్డి, రోశయ్య, సుబ్బారెడ్డి, అక్కి శ్రీనివాసులురెడ్డి, శంకరరెడ్డి, గంటా రామచంద్రారెడ్డి, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు నిత్యవసరాలు అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక మార్కెట్ యార్డు, శ్రీనివాస రైస్ మిల్లు ఎదురుగా, ఆది ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నడపడుతున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో, గిద్దలూరులోని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది వారు విచ్చేసి నిషా కుమారి పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగు ప్రత్యేక పాఠశాలలో కేక్ కట్ చేసి, పాఠశాలకు అవసరమైన పదివేల రూపాయలు విలువ చేసే బియ్యం, నిత్యవసర సరుకులు, పిల్లలకు పలకలు, నోట్ బుక్స్,పెన్నులు, చాట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు చెందిన, మధుప్రియాంక ( ఎఫ్ఆర్ఓ తురిమెల్లా రేంజ్ ), జి. రంగారెడ్డి, అర్వో తురిమెల్లా సెక్షన్, అబ్దుల్ గఫూర్ ( ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెలగలాపాయ సెక్షన్), రాజేష్ వాసగిరి, బాలాజీ నాయక్ . (ఏ.వి కోట సెక్షన్ ), క్రాంతి తేజ (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కోట సెక్షన్ ), సయ్యద్ ఇమ్రాన్ (ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెలగలాపాయ సెక్షన్ ), మాల్యాద్రి ( పాపినేని పల్లె సెక్షన్ ), షేక్ గౌసియా (సీనియర్ అసిస్టెంట్ తురిమెల్లా రేంజ్ ), రాఘవ డ్రైవర్ (తురిమెల్లా రేంజ్,) మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పాఠశాలకు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది, వారందరికీ పాఠశాల సిబ్బంది ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల గిద్దలూరు, పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి సెల్ నెంబర్ 9491520653ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం లోని క్రిష్ణం శెట్టిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ, ఉపాధ్యాయులు షేక్ ఖాసీంవలి, మంజు రేఖ పరీక్ష స్టేషనరీ పంపిణీ చేసింది. పరీక్ష అట్టలతో పాటు పెన్సిల్లు, పెన్నులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా మానసిక ప్రశాంతతతో పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసిం వలి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌కె కాసిం వలి, ఉపాధ్యాయురాలు మంజరేఖ పాల్గొన్నారు.

## పిఎంఎవై కింద పక్కా గృహాల నిర్మాణం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి అందరకు ఇల్లు ఉండాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై పథకం కింద నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని హౌసింగ్ డిఇ సీతారామయ్య తెలియజేశారు, గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకోలేక మధ్య దశలో నిలిచిపోయిన గృహాల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఎస్సీలకు 50,000 బీసీలకు 50,000,ఎస్టీలకు 75 వేల రూపాయలు చొప్పున అందించే చర్యలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా పీఎంఏవై1.0 కింద నూతనంగా గృహ గృహాలు నిర్మించుకునే లబ్దిదారులు కూడా ఇల్లు నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.ఏ మూడు శాసనసభ్యులు ఆనందబాబు గారి ఆదేశాల మేరకు నూతన గృహాలు నిర్మించుకునే లబ్దారుల ఎంపిక కు విస్తృత ప్రచారం చేయటం జరుగుతుం దన్నారు.కావున నియోజకవర్గంలోని ఐదు మండలాలలో అర్హులైన నిరుపేద లు ప్రభుత్వ గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## నేడు కనకదుర్గ అమ్మవారి తిరునాళ్ల

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొనకొండ గ్రామం నందు వెలసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మ వారి తిరునాళ్ల మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఉదయం నుంచే అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నివారించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 17 నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా తగు భద్రతా చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గురువారం కనిగిరి ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్య కోరల్లో చిక్కుకొని ఉందన్నారు. గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఎగ్జామ్ సెంటర్ల నిర్వాహకుల సహాయంతో మాస్ కాపీయింగ్‌కు పాల్పడినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో అటువంటి వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జామ్ సెంటర్స్ వద్ద భద్రత ఏర్పాట్లను కట్టుదిట్టం చేయాలని అలాగే ఎండలు ఎక్కువగా ఉన్న సందర్భంగా విద్యార్థులకు త్రాగునీరు, ఫ్యాన్ల సౌకర్యాన్ని కల్పించాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎంఈఓ నారాయణ కనిగిరిలో 8 ఎగ్జామ్స్ సెంటర్స్ ఉన్నాయన్నారు. ఎగ్జామ్స్ సెంటర్స్ వద్ద ఎటువంటి మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా తగిన భద్రత ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్య దర్శి గూడూరి సురేష్, ప్రవీణ్, బషీర్, వంశీ పాల్గొనడం జరిగింది.

## విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య)అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో వెంగయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని రాష్ట్రంలో విద్యారంగాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ప్రభుత్వం కల్పించినట్లు విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు యం.కుమారి, సర్పంచ్ ముప్పాళ్ల సరోజనమ్మ వసంతరాజు, నాయకులు ఎన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, హెచ్.వీరాంజనేయులు, పసుపులేటి గురుకృష్ణ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు పిఠాపురం వెళ్ళొద్దాంరండి: విన్నకోట సురేష్



బాపట్ల, మేజర్‌న్యూస్: పిఠాపురం చిత్రాడ జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సభ పోస్టర్‌ను గురువారం జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుట్టుపల్లి తులసి కుమారి, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, జనసేన నాయకులు ఆవిష్కరించారు. విన్నకోట సురేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు పోరాటాలు చేశాం ఈసారి ఉత్సవం చేద్దాం అంటూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మార్చి 14న నేడు పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ లో జరిగే 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని చెప్పారు. సభకు వచ్చే జనసేన కార్యకర్తలకు భోజన వసతులు, మజ్జిగ, మంచినీరు వంటి అవసరాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. జనసేన కార్యకర్తలకు వీర మహిళలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు.జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుట్టుపల్లి తులసి కుమారి. మాట్లాడుతూ పిఠాపురం సభపై దేశవ్యాప్తంగా ప్రజల దృష్టి ఉందని, బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. జనసేన కార్యకర్తలకు వీర మహిళలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు.జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కారుమూరి అంజనేష్, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, మహేష్,? మడసాని బాలాజీ, కామిశెట్టి సాయి,దాసరి వినోద్,టీ సాగర్,?శివ పార్వతి, సిహెచ్ వంశీ సిహెచ్ సాయి, డి బాల కోటేశ్వరరావు, డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ పరికరాన్ని అందజేసిన జడ్పీ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం రూ.2 లక్షలు విలువ కలిగిన అత్యాధునికమైన డిజెఐ ఎయిర్ 3ఎస్ డ్రోన్ పరికరాన్ని సిఎం నారా చంద్రబాబు విజన్ స్ఫూర్తితో, నవ్యాంధ్ర కోసం విన్నూతనమైన ఆలోచన సరళితో ప్రేరేపణ పొంది ఈ పరికరాన్ని టిడిపి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర బహూకరించారు. ఈ సందర్భంగా ఈ డ్రోన్ పరికరాన్ని గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్లో ఎస్పి ఎఆర్ దామోదర్ ఆదేశాల మేరకు దాని పనితనాన్ని యర్రగొండపాలెం ఎస్ఐ పి.చౌడయ్య పట్టణంలో డ్రోన్ కెమెరా వేగురవేసి ట్రాఫిక్ సరళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక డ్రోన్ వలన చాల ఉపయోగాలు ఉంటాయన్నారు. కెమెరా అనుసంధానమైన రికార్డింగ్ సౌకర్యం ఈదురుగాలులు తట్టుకుని, వర్షంలో కూడా చాలా ఎత్తుకు ఎగరగలిగే సామర్థ్యం కలిగి ఉందన్నారు. ఆకాశంలో కిలోమీటర్ల దూరం ప్రయాణించగలిగే బ్యాటరీ సామర్థ్యం ఉందని తెలిపారు.ఈ డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ వ్యవస్థ సరళీకృతం చేయడం, ట్రాఫిక్ జామ్ కంట్రోల్ చేయడం,పోలీస్ బందోబస్తు ఏర్పాటులో సమస్యలను అధిగమించడం, విగ్రహాల ఊరేగింపుల్లో ఎంతో ఉపయోగమని చెప్పారు. దొంగతనాలను అరికట్టడంలో, ఆకతాయిలను నిలువరించడంలో, పొలాల్లో తాగుబోతులను, అరికట్టవచ్చని అన్నారు. డ్రగ్స్, గంజాయి కంట్రోల్ చేయడంలో, కొండల్లో, గుట్టల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి సేవించడం వంటి యాంటీ సోషల్ ఆక్టివిటీసను అరికట్టడంలో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: కొత్త ఓటర్ల చేర్పులను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నట్లు యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎం.వి.సత్యనారాయణ తెలిపారు.గురువారం యర్రగొండపాలెం పట్టణంలోని తహశిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చనిపోయిన ఓటర్లను గుర్తించి తొలగించడం, అర్హత ఉన్న వారిని ఓటర్లుగా చేర్చడం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో లక్ష నాలుగు వేల 711 పురుషుల ఓటర్లు,లక్షా 15 వందల 73 స్త్రీల ఓటర్లుతో పాటు ఇద్దరు థర్డ్ జండర్ వారు కలిపి మొత్తం రెండు లక్షల ఆరు వేల 286 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.నియోజకవర్గ పరిధిలో 265 పోలింగ్ స్టేషన్లు ఉండగా యర్రగొండపాలెం మండలంలో 59. పుల్లలచెరువు మండలంలో 49, త్రిపురాంతకం మండలంలో 64, పెద్దారవీడు మండలంలో 42,పెద్దదోర్నాల మండలంలో 40 చొప్పున పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు.ఈ పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బిఎల్వోలు,ఎన్నికల సిబ్బంది కొత్త ఓటర్లను చేర్పించడంతో పాటు ఓటర్ల జాబితాలో తప్పు ఒప్పులను సరి చేయాల్సి ఉందన్నారు.గతంలో ఏడాదిలో ఒకసారి మాత్రమే ఎస్ఎస్ఆర్ సమావేశం జరిగేదని, ప్రస్తుతం ప్రతినెలా బిఎల్వోలు,రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించాలని ఎన్నికల అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ పారిశుద్ధ్య కార్మికులకు వేతనం రూ.10 వేలు ఇవ్వాలి




దర్శి, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్మికులుగా పనులు చేస్తున్న స్వచ్ఛ భారత్, క్లాప్ మిత్రలకు 2020లో ప్రభుత్వం ఇచ్చిన రూ.10 వేలు నెలకు వేతనం జీవోని అమలు చేయాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద సిఐటియు పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతుందని కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలి రావాలని సి.ఐ.టి.యు జిల్లా నాయకులు తాండవ రంగారావు పిలుపునిచ్చారు. దరిశి సుందరయ్య భవనంలో అలూరి ఇస్రాయిల్ అధ్యక్షతన జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య కార్మికులను 2017లో నియమించి మురికి కాల్వలు, వీధులు శుభ్రం చేయడం, గృహాల వద్ద నుంచి చెత్తని సేకరించి సంపద కేంద్రాలకు తరలించడం, వీధిలైట్లు పనులు, రోడ్డు పైన చిల్ల కంప తొలగింపు తదితర పనులు కార్మికులు చేస్తున్నారని ప్రజలను రోగాల భారిన పడకుండా గ్రామాలలో సేవలు అందిస్తున్న వారికి నెలకు 6 వేలు వేతనం ఇవ్వడం అన్యాయం అని అన్నారు. 2020 లో అప్పటి వైసిపి ప్రభుత్వం జి.ఓయం.ఎస్ నెంబరు 142 విడుదల చేసి నెలకు 10 వేల రూపాయలు ఇస్తామని జి.వో ఇచ్చి అమలు చేయకుండా కార్మికులకు ద్రోహం చేసిందని విమర్శించారు. ఈ సమావేశంలో యూనియన్ దరిశి మండల అధ్యక్షులు చవలం గంగయ్య, సిఐటియు ఉపాధ్యక్షులు ఈమని నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, చలమయ్య, బాల గురవయ్య, అనోక్, ఇస్సాక్, విశ్రాంతమ్మ, అంజమ్మ, లక్ష్మీదేవి తదితర కార్మికులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

## మత సామరస్యం పాటిస్తూ హోలీ జరుపుకోవాలి

**- సిఐ సుబ్బారావు**




మార్కాపురం, మేజర్‌న్యూస్: మతసామరస్యాన్ని పాటిస్తూ సంతోషకరంగా మంచి వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని మార్కాపురం సిఐ సుబ్బారావు ప్రకటన ద్వారా తెలిపారు. హోలీ పండగ రోజు సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం, ఎదుటి వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించొద్దు. ఇబ్బంది కలిగించవద్దు. మహిళల పట్ల మర్యాదగా ఉండాలి, ప్రధాన కూడలి, కాలనీలు, రహదారులపై సిసి కెమెరాలు ఉండటంతో పాటు డ్రోన్లు వినియోగిస్తున్నామన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా ఏవైని సమస్యలకు కారణమైతే అట్టి వారి పైన చట్టపరమైన, కఠిన చర్యలు తప్పవు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతినే లా వ్యవహరించకుండా, ఇతరులకి ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకోవాలి. సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మద్యం గొలుసు దుకాణాలపై ఉక్కుపాదం మోపాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మద్యం గొలుసు దుకాణాలు, అక్రమ మద్యం వ్యాపారాలపై అధికారులు ఉక్కుపాదం మోపాలని ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె విజయ తెలియజేశారు.గురువారం వేమూరులో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు, ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు అందజేశారు వేమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు వివరాలు, దర్యాప్తు జరుగుతున్న తీరుతురులను అడిగి తెలుసుకున్నారు.కేసులు దర్యాప్తులో పురోగతి సాధించాలని సూచించారు. అదేవిధంగా మద్యం గొలుసు దుకాణాలు,అక్రమమద్యం అమ్మకాలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఏ రవి,ఎస్ ఐ జె శ్రీరామ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో 2024-25 ఖరీఫ్ పంట కాలంలో ఇప్పటి వరకు 89,360.960 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశామని ధాన్యం కొనుగోళ్ళు జరుపుతున్న అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తేదీ: 15.03.2025 నుండి మూసి వేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జాయింట్ డైరెక్టర్. కావున రైతులందరూ గమనించగలరని కోరారు. తదుపరి రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలు సమాచారమును రైతు సేవా కేంద్రాల ద్వారా తెలియపరుస్తామన్నారు.

# గృహ నిర్మాణ శాఖపై ఎంపీడీవో అధ్యక్షతన సమీక్షా సమావేశం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గృహ నిర్మాణ శాఖపై ఎంపీడీవో డి.సురేష్ బాబు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దీనిపై సమీక్ష చేపట్టారు. సంతనూతలపాడు నియోజకవర్గ హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.చెన్న రాయుడు ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలు ఇచ్చారు. 2019-24 సంవత్సరాలలో నిలిచిపోయిన హౌసింగ్ శాఖ గృహాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక్కొక్క గృహానికి సంబంధించి ఎస్సీ, బీసీ వర్గాలకు 50 వేల రూపాయలు, ఎస్టి వర్గాలకు 75 వేల రూపాయలను కేటాయించినట్టు తెలిపారు. ఆయా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఈ అదనపు నిదుల వివరాలను తెలియ చేసి ఇళ్ల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేసేందుకు వారిని మరింతగా చైతన్య గావించాలని హౌసింగ్ శాఖ డి.ఇ ఇ.చెన్న రాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఈ అదనపు నిధులను నిలిచిపోయిన గృహాల లబ్ధిదారులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారికి తెలియజేసి ఇళ్ల నిర్మాణాలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని సురేష్ బాబు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి, మండలంలోని సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఒంగోలులో జనసేన ఆవిర్భావ సంబరాలు






## పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన జనసేన బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిట్టెం ప్రసాద్ మాట్లాడుతూ 11 ఏళ్ళు జనసైనికుల కష్టంతో ఈరోజు అధికారుల్లోకి రావడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఆవిర్భావ సభ పిఠాపురంలో జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రియాజ్, కంది రవి శంకర్ ఆధ్వర్యంలో బస్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున పిఠాపురంకు ఒంగోలు నియోజకవర్గం నుండి తరలి వెళున్నామని తెలియజేశారు. అలానే ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు మాట్లాడుతూ అధికారం రాకముందు ఎలా అయితే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల మీద పోరాడేమో అలానే ఇప్పుడు కూడా రానున్న రోజుల్లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని బడుగు బలహీనవర్గాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు రాయని రమేష్, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు మనోజ్ రాయల్, జనసేవ శ్రీనివాస్, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, సంయుక్త కార్యదర్శులు సుంకర కళ్యాణి, తన్నీరు ఉష, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 9వ అధ్యక్షులు నరసింహారావు, 47వ డివిజన్ అధ్యక్షులు నాగరాజు, 16వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనిత, 15 డివిజన్ అధ్యక్షులు సాయి ఉంగరాల, 37వ డివిజన్ అధ్యక్షులు నరహరి సాంబయ్య, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీను, 34 డివిజన్ అధ్యక్షులు ఇందుర్తి మస్తాన్ రావు, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్,వీర మహిళలు నక్క ప్రమీల, వై. అనూష, జనసేన నాయకులు బండారు గిరి, శాలు, శ్రీను, మనోజ్, వెంకటేష్, బ్రహ్మయ్య, వెలుగు సాయి కృష్ణ, దీపు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత ఆదర్శాలకు నిదర్శనం జడ శ్రీనివాసులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని మారుమూల పల్లె నుండి ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం వరకు విశ్రాంత డిఆర్డిఓ ఉన్నతాధికారి కావడం వరకు జడ శ్రీనివాసులు చేసిన ప్రయాణం ఎందరికో ఆదర్శనీయమని విద్యావంతుల వేదిక ప్రతినిధి, సామాజికవేత్త సోము రంగారెడ్డి అన్నారు. ఢిల్లీలోని నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ విభాగ ఉన్నతాధికారిగా పనిచేసిన జడ శ్రీనివాసులు జయంతి కార్యక్రమం జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు శ్రీనగర్ కాలనీలోని డాక్టర్ మల్లవరపు రాజేశ్వరరావు భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత పాల్గొన్న వారందరూ శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు జానుడి సాహితీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ నూకతోటి రవికుమార్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ అప్పట్లో ప్రకాశం జిల్లా లోని మారుమూల పల్లె తిమ్మారెడ్డి పాలెంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాసులు ఉన్నత స్థాయికి ఎదగారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆడే రామ సుబ్బారావు, అట్లూరి రాఘవులు, అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ప్రతినిధులు దారా మోహన్‌రావు, అప్పిశెట్టి బ్రహ్మయ్య, నోసిన వెంకటేశ్వర్లు, శ్రీనిధి ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వాయల విజయరత్నం, సాయి రాజేష్, మహేశ్వర చారి, బహుజన కెరటాలు ప్రతినిధి చప్పిడి కోటేశ్వరరావు, వాసుమిల్లి నాగార్జున, వైఎస్ఆర్సిపి సాంస్కృతిక విభాగం ప్రతినిధి మిట్టసల శాంతారావు, జానుడి అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వై విజయ్ బాబు పలువురు విద్యావంతులు పాల్గొన్నారు.

# చీరాలలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల కవయిత్రి మొల్లగ ప్రఖ్యాతిగాంచిన కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలు చీరాలలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారస్తంభం సెంటర్లో కవయిత్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఆనాటి సమాజంలోని విపరీతపు పోకడలను ఎదిరించి, రాచరిక ధర్వాన్ని నిలువరించిన మహిళమని మొల్లమాంబ అని గుర్తుశార.తాడిత పీడిత ప్రజల పక్షాన నిలిచి సమాజంలో కుల, మత మౌఢ్యాలను, అంధ విశ్వాసాలను వ్యతిరేకించిన గొప్ప ధైర్యశాలి మన కుమ్మరి మొల్ల అని అన్నారు. ఇటువంటి మహిళాను నేటి సమాజంలో స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని చెప్పారు. కార్యక్రమంలో చీరాల టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, కౌతవరపు జనార్ధన్, గుమ్మడి ఏసురత్నం, సురగాని నరసింహారావు, పద్మిని, చంద్ర పాల్గొన్నారు.

# గంటావానిపల్లి వాసి నందినికి డాక్టరేట్ ప్రదానం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సాంఖ్యాక శాస్త్ర విభాగంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ జివిఎస్ఆర్ ఆంజనేయులు పరివేక్షణలో పరిశోధన విద్యార్థిగా పని చేయుచున్న నందినికి పరిశోధక గ్రంథం 'ఆన్ డిఫరెంట్ ఇంఫరెన్షియల్ మెథడ్స్ ఆఫ్ పారామీటర్స్ ఫర్ న్యూ వెయిటెడ్ ఎక్స్పొనెన్షియల్ డిస్ట్రిబ్యూషన్'కు పిహెచ్డి డిగ్రీని ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిభా పురస్కారాన్ని కూడా ఈమె అందు కొన్నారు. జాతీయస్థాయిలో నేషనల్ ఫెలోషిప్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ అవార్డు కూడా ఈమెకు 2021లో వచ్చినది. పలు పరిశోధన వ్యాసాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. వివిధ సెమినార్సులలో కాన్ఫరెన్స్‌లలో తమ పరిశోధనలను పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా డీన్ ఫిజికల్ సైన్సెస్, ఓఎస్‌డి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆర్‌వివి ఎన్.రవికుమార్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్.శ్రీనివాసరావు, చైర్మన్ ప్రొఫెసర్ సత్య నారాయణ, గంటావానిపల్లి గ్రామస్తులు ఆమెను అభినందించారు.

# ఘనంగా అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ డే



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్ 'డే'ను డాక్టర్ సంజీవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దోర్నాల ల్యాబ్ టెక్నీషియన్ చిరంజీవిని సన్మానించి అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ మెర్సీ, డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్ది పూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను ఆ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కూనం బ్రహ్మానందరెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సభ్యులకు సభ్యత కార్డులను ఆయన అందజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని టౌన్ 30వ బ్లాక్ నందు బాసాని మధుసూదన్‌రావు, యోగలక్ష్మిల కుమారుడు వివాహ మహోత్సవానికి మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ సాగర్

దర్శి మేజర్‌న్యూస్.మండలంలోని తానంచింతల గ్రామంనకు చెందిన టిడిపి కార్యకర్త కొమిరిశెట్టి కోటేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన దశదినకర్మ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, తానంచినతల టిడిపి నాయకులు కోమిశెట్టి సుబ్రహ్మణ్యం, సత్యం గ్రామంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా మునగపాడు చౌడమ్మ తిరునాళ్ళ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మునగపాడులో కొలువైన చౌడమ్మ అమ్మవారి తిరుణాల గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. మహిళలు పొంగలు పెట్టుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి ఆరు గంటల నుంచి 12 గంటల వరకు ఆలయం వద్ద భక్తులు రద్దీపెరిగింది .గుంటూరు జిల్లా తో పాటు కొనకనమిట్ల,పొదిలి, మార్కాపురం, దర్శి,కురిచేడు దొనకొండ మండలాలతో పాటు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తిరుణాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మునగపాడు, బసాపురం, ఎలిగండ్ల గ్రామాలకు చెందిన వైసిపి, టిడిపి చెందిన ఆరు విద్యుత్ ప్రభల తో పాటు దొనకొండ మండలం తెల్లపాడు కు చెందిన ఒక టిడిపి విద్యుత్ ప్రభ, పాట కచేరీలు ఏర్పాటు చేశారు. 25 సంవత్సరాల తర్వాత తిరునాల్లో ఏడు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయటం జరిగిందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రభల వెలుగుల్లో మునగపాడు గ్రామం గురువారం రాత్రి దగదగ లాడింది. ప్రభలపై ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు, పాట కచేరీలు తిరునాళ్లకు వచ్చిన జనాన్ని అలరింప చేశాయి. ప్రభల వద్ద పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. తిరునాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ పరివేక్షణలో పొదిలి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు ఎస్సైలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 'బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్'పై విద్యార్థులకు అవగాహన సదస్సు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పట్టణంలోని భాగ్యనగర్‌లోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్' విద్యార్థులకు అవగాహన సదస్సు ఒంగోలు పట్టణంలోని స్థానిక భాగ్యనగర్‌లో గల దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' భాగంగా గురువారం నాడు 'బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం మన ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన ముప్పు అని వివరించారు. ఈ కార్యక్రమంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కళాశాల అధికార్లు సి. హెచ్. శ్రీనివాసులు, మన్నే శ్రీనివాసులు, కే. వెంకటేశ్వర నాయక్, ఎం. సుధరాణి, కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సైతం ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# ఐక్యతతో పోరాడి వాడరేవు హార్బర్ సాధించుకుందాం

## సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి. రమాదేవి



చీరాల, మేజర్‌న్యూస్ : సముద్రంలో మత్స్యకార వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న వాడరేవు మత్స్యకారుల చిరకాల కోరిక హార్బర్ అని దాని నిర్మాణంకు అందరూ ఐక్యతో కలసి కట్టుగా పోరాటం చేసి హార్బర్ ను సాధించుకుందామని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి రమాదేవి అన్నారు. గురువారం వాడరేవు సముద్రపు తీరాన ఫిషింగ్ సెంటర్ వద్ద సిపిఎం పార్టీ చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ అధ్యక్షతన మత్స్యకారులతో హార్బర్ నిర్మాణంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని అయితే పోరాటాలతో మాత్రమే హార్బర్ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు ధోని కనకరాజు, ఓసు పిల్లి ఏసు,గంగిరి ఏసు బాబు, అజ్జిలి సత్తిబాబు,దోనీ శ్రీను, చాపల గాలి, ఎజ్జల బాబ్జి వెంకటేశ్వర్లు, పలువురు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు

## ఎస్సీ, ఎస్టీ, బిసీ లబ్ధిదారులకు రూ 50 వేల నుండి లక్ష వరకు అదనపు సాయం

## త్వరగా లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకునేలా దృష్టి సారించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తూ అదనపు సాయంగా రూ 50 వేల నుండి ఒక లక్ష రూపాయలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ విషమై అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అమలు, ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నిర్వహణ తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా, జిల్లాలో 2029 నాటికి అందరికీ గృహనిర్మాణం' అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ విషమై గృహ నిర్మాణా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరగా ఇల్లు నిర్మించుకునేలా దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారులను, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ ఎమెనిటీస్ సెక్రటరీలు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుని ఇంటిని తనిఖీ చేసి లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి యొక్క ఫోటోను క్యాప్చర్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ, వార్డు ఎమెనిటిస్ సహాయకులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, స్థిరమైన పద్ధతుల పాటింపు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐజి ఓ టి కర్మయోగి వెబ్ పోర్టల్ కు రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాధికారి శ్రీనివాసరావు, డిపిఓ వెంకటనాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వేంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మున్సిపల్ కమీషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం నాగాంజనేయులు సేవలు వినియోగించుకోవాలి

## జనసేన మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు



చీరాల, మేజర్‌న్యూస్ : పంచల వేంకట నాగంజనేయులు అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానాలు అధిరోహించాలని వేటపాలెం జనసేన మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, టీడీపి సీనియర్ నాయకులు గుద్ధంటి చంద్ర మౌళి అన్నారు. గురువారం చీరాల అంబేద్కర్ భవన్ లో మిజోరం సెంట్రల్ యూనివర్శిటీ ఈసి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్‌గా మిజోరం రాష్ట్ర కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కన్వీనర్ గా ఎంపికైన పంచల వేంకట నాగంజనేయులును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చీరాలకు సుపరిచితులైన వేంకట నాగంజనేయులు మిజోరం రాష్ట్రంలో ఉన్నత స్థానాలకు వెళ్ళడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి చెందిన నగంజనేయులు క్రమశిక్షణ పట్టుదలను గుర్తించి మన రాష్ట్రంలో యూనివర్శిటీకి వైస్‌ఛాన్సలర్‌గా నియమించి ఆయన సేవలు వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో షేక్ జిలానీ, యు మోహిన్ చంద్,బొడ్డు అనిల్ కుమార్, విటివై కుమార్,దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ,కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలామ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వాహనాలకు జరిమానాలు



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల రూరల్ నిబంధన ఇసుక లోడుతో వెళు
న్న ట్రాక్టర్ లపై మోటార్ వెహికల్ అధికారులు దాడులు చేశారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె. పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు చీరాల బై పాస్ రోడ్డులో టార్పాలిన్ పట్టతో తో కవర్ చెయ్యకుండా ఇసుక రవాణా చేస్తున్న వివిధ వాహనా ల పై గుర్తించిమోటార్ వెహికల్ అధికారి రామకృష్ణ అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ఇసుక, గ్రావెల్ మరియు కంకర వంటి లూసు మెటీరియల్స్ తరలించే సమయంలో ఖచ్చితంగా లోడు ను టార్పాలిన్ తో కప్పవలసిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని టాక్స్, ఇన్సూరెన్సు, ఫిట్నెస్ సర్టిఫికెట్‌లు ఫోర్స్‌లో ఉండేలా చూసుకోవాలని వాహనదారులకు ఆయన సూచించారు. ఈ తనికీలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవినాయక్‌తో పాటు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.